క్లుప్తంగా

పంటపొలాల పరిశీలన


మిరపతోటను పరిశీలిస్తున్న అధికారులు

ముదిగొండ: మండలపరిధిలోని అమ్మపేటలో పత్తి, వరి, మిరప పంటలను మధిర ఏడీఏ విజయచంద్ర గురువారం పరిశీలించారు. ఆయా పంటల్లో వచ్చే తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. డిజిటల్ క్రాప్ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి నారాయణ, ఏఈఓలు ఇందుభవాని, రైతులు, రమేష్ పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు భిక్ష ప్రారంభం


పూజలు నిర్వహిస్తున్న సీఐ తదితరులు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని శ్రీ హరిహరాత్మజ అయ్యప్పస్వామి దేవాలయంలో 50 రోజుల పాటు అయ్యప్ప మాలధారులకు నిర్వహించే భిక్ష(ఉచిత అన్నప్రసాదం) గురువారం ప్రారంభించారు. సుమారు 500 మంది అయ్యప్పమాలధారణ భక్తులకు మరిడి చంద్రమోహన్, రజిని దంపతులు అన్నప్రసాదం ఏర్పాటు చేయగా పట్టణ సీఐ టి.కిరణ్ గీత దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దోసపాటి అమరలింగేశ్వరరావు, శ్రీనివాసరావు, వందనపు సత్యనారాయణ, ద్రోణంరాజు మల్లికార్జునశర్మ, రావి నాగేశ్వరరావు, సోమేశ్వరరావు, పోలిశెట్టి శివకుమార్, భాస్కర్‌రావు పాల్గొన్నారు.

గిరిజన సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

కొణిజర్ల: నవంబర్ 5న తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే గిరిజన రాష్ట్ర స్థాయి సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సంఘం ఆధ్వర్యంలో గురువారం మండలంలోని పలు గిరిజన తండాల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం కొణిజర్లలో ఆయన మాట్లాడుతూ... పోడు భూముల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. గిరిజనులకు విద్యా ,వైద్యం, ఉపాధి కోసం, ఖమ్మం జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటుకు ఉద్యమిస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు భూక్యా శ్రీనివాస్‌నాయక్, తేజావత్ కృష్ణకాంత్, బాణోత్ హరిచంద్, బోడా మోహన్‌నాయక్, తేజావత్ సీతారాములు, నరసింహారావు, బాలాజీ, నంద్యా, రాందాస్, రాములు తదితరులు పాల్గొన్నారు.

మందిరం నిర్మాణానికి నగదు వితరణ

కల్లూరురూరల్: కల్లూరు మండలం లక్ష్మీపురంలో సేవాలాల్ మేరమ్మతల్లి మందిర నిర్మాణం చేపట్టేందుకు భూమి కొనుగోలు కోసం కల్లూరుకు చెందిన చిక్కుల వెంకటరామారావు, చిక్కుల రమేష్, చిక్కుల మురళీకృష్ణ రూ.2,15,116 విరాళంగా అందజేశారు. గ్రామస్తుల వినతితో సాయం చేసినట్లు కాంగ్రెస్ నాయకుడు పసుమర్తి చందర్‌రావు తెలిపారు. ఈ మేరకు దాతలకు గుగులోతు కృష్ణ, ఇస్లావత్ దీప్లా, గుగులోతు ప్రసాద్, మందపాటి మాధవరెడ్డి, భూక్యా వీరప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయ కమిటీ ఎన్నిక


నూతనంగా ఎన్నికైన కమిటీ

పెనుబల్లి : పెనుబల్లి శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీని గురువారం ఆలయ ఆవరణలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా బొర్రా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా మిద్దె స్వామి, కోశాధికారిగా అన్నపురెడ్డి లక్ష్మయ్య, కార్యవర్గ బాధ్యులుగా బొర్రా కనకగారావు, వెంకటేశ్వరరావు, చిలుకుబత్తుల చెన్నారావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, బొర్రా నరసింహారావు, కంటె సాయి, చలమాల రాజకుమార్, ఎస్‌వికే ప్రసాద్, వేముల రవికుమార్, వేముల బాబురావు, వర్ధన్, మిట్టపల్లి కిరణ్‌కుమార్, మద్దెల రమేష్, కృష్ణ, వంగా చెన్నారావు, సత్యనారాయణ, అశోక్, బిక్కు, తావు, సుక్కు, షేక్ అబ్దుల్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, వెలివల పుల్లయ్య, పొట్లపల్లి కృష్ణ, వంగా రాములు, చలమాల విఠల్‌రావు పాల్గొన్నారు.

ఇక అంతా ఆన్‌లైన్‌లోనే..!

ట్రేడ్ లైసెన్సుకు ఆన్‌లైన్ విధానం
- కంప్యూటరీకరణకు ముమ్మరంగా కసరత్తు
- చేయకుంటే భారీ జరిమానాలు


ట్రేడ్ లైసెన్సులను కంప్యూటరీకరణ చేస్తున్న సత్తుపల్లి మున్సిపల్ యంత్రాంగం

సత్తుపల్లిటౌన్: మున్సిపాలిటీల పరిధిలో వ్యాపారం నిర్వహణకు ట్రేడ్ లైసెన్సులు తప్పనిసరిగా దుకాణాలకు వెళ్లి రశీదులు ఇచ్చి పన్ను వసూళ్లు చేసే పద్ధతి ఇప్పటి వరకు ఉండగా.. కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) తాజా ఉత్తర్వులతో ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ట్రేడ్ లైసెన్సుల జారీలో పారదర్శకత పెంచేందుకు ఈ విధానం అమలు చేస్తోంది.

ఆన్‌లైన్‌లో నిమగ్నం..
ట్రేడ్ లైసెన్సులను కంప్యూటరీకరణ చేయటంలో మున్సిపల్ యంత్రాంగం నిమగ్నమైంది. ప్రతీ దుకాణానికి వెళ్లి ట్రేడ్ లైసెన్సుకు కావాల్సిన లీజ్ అగ్రిమెంట్ (అద్దెకు వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు), పాన్‌కార్డు, ఆధార్‌కార్డు, ఆస్తిపన్ను పూర్తిగా చెల్లించిన రశీదు వివరాలను నమోదు చేస్తారు. వీటికి దుకాణం ఫొటోను కూడా ఈ–మున్సిపాలిటీ తెలంగాణ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయటం ద్వారా ఆన్‌లైన్‌లో నమోదవుతుంది. ఈ పద్ధతితో వ్యాపారికి ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లోనే పన్ను వివరాలు రావడం, చెల్లింపులు చేసుకునే విధంగా సేవలను సులభతరం చేశారు.

సత్తుపల్లి మున్సిపాలిటీలో..
జిల్లాలోని వైరా, మధిర, సత్తుపల్లి మున్సిపాలిటీల్లో ట్రేడ్ లైసెన్సుల కంప్యూటరీకరణ విధానాన్ని చేపట్టారు. ఈ పట్టణాల్లో సుమారుగా మూడు వేల వరకు ట్రేడ్ లైసెన్సులున్నాయి. సత్తుపల్లి మున్సిపాలిటీలో 1,058 ట్రేడ్ లైసెన్సులుండగా ఏటా వీటి ద్వారా రూ.18 లక్షల వరకు పన్నుల రూపంలో లభిస్తున్నాయి. ఈ లైసెన్సులను తీసుకునేందుకు 2025–26 సంవత్సరానికి సంబంధించిన ఫీజును ముందస్తుగానే చెల్లించాల్సి ఉంటుంది. లైసెన్సు తీసుకోకుంటే అర్ధవార్షిక సంవత్సరంలోపులో అయితే 25 శాతం అదనంగా.. ఆ తర్వాత అయితే 50 శాతం అదనంగా చెల్లించాల్సి ఉంటుందని ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీల్లో రెవెన్యూ యంత్రాంగం ట్రేడ్ లైసెన్సులను ఆన్‌లైన్ చేయటంలో నిమగ్నమయ్యారు.

ఆన్‌లైన్ చేయకుంటే భారీ జరిమానా



ప్రతీ దుకాణదారుడు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్సు తీసుకోవాలి. వీటిని ఆన్‌లైన్ చేయటం తప్పనిసరి. లేనట్లయితే భారీ జరిమానాలు విధిస్తాం. దుకాణాలను సీజ్ చేయటంతో పాటు జప్తు చేసే విధంగా ట్రేడ్ లైసెన్సు యాక్ట్ ప్రభుత్వం అమలు చేస్తోంది. దీనికి మున్సిపాలిటీ వ్యాప్తంగా ఉన్న వ్యాపారులు సహకరించాలి.

– మందా రవిబాబు, మున్సిపల్ కమిషనర్, సత్తుపల్లి

ముగిసిన ట్రెయినీ అధికారుల పర్యటన


ఏన్కూరు: మొక్క నాటుతున్న అధికారులు

ఏన్కూరు: మండల పరిధిలోని లచ్చగూడెంలో ఆలిండియా సర్వీసెస్, సెంట్రల్ సివిల్ సర్వీసెస్ అధికారులు పర్యటన గురువారం ముగిసింది. చివరిరోజు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. డ్వాక్రా మహిళలతో మాట్లాడారు గిరిజనులు సంప్రదాయ నృత్యాలను తిలకించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఆల్తాఫ్ మహమ్మద్ షేక్, అంకిత్‌యాదవ్, ఇషాన్ గుప్తా, శుభం పంకజ్ కుమార్‌మీనా, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన..
కారేపల్లి: ఐదురోజుల పర్యటనలో భాగంగా మండలంలోని ఆలియాతండా గ్రామానికి వచ్చిన సివిల్ సర్వీసెస్ ట్రెయినీ అధికారులు గురువారం ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ట్రెంచ్, చెరువు పూడికతీత వంటి పనులను వారు పరిశీలించారు. అనంతరం ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలను సందర్శించి, అక్కడి విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఉసిరికాయపల్లి గ్రామ సమీపంలో ఉన్న ఓసీ (ఓపెన్‌కాస్ట్) లో బొగ్గు తీసే విధానాన్ని పరిశీలించారు. ట్రెయినీ అధికారులు తేజస్విని, అనితామీనా, వైభవ్‌మీనా, అల్తామస్ ఘాజీ, విపుల్ సింఘాల్‌తో పాటు, ఎంపీడీఓ సురేందర్, సూపరింటెంట్ రమేష్, పశువైద్యాధికారి ఉపేందర్ తదితరులు ఉన్నారు.

శుద్ధమైన నీటిని అందించాలి


ప్రశంసాపత్రాలు అందజేస్తున్న వాణిశ్రీ

కారేపల్లి: క్రమ తప్పకుండా భగీరథ నీటిని సరఫరా చేయడంలో ఆపరేటర్ల బాధ్యత కీలకమని, ఎప్పటికప్పుడు శుద్ధమైన తాగునీటిని ప్రజలకు అందించాలని ఆర్‌డబ్ల్యూఎస్ జిల్లా ఈఈ వాణిశ్రీ అన్నారు. మండల పరిధిలోని అప్పాయిగూడెం రైతువేదికలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న తాగునీటి సహాయకుల శిక్షణ శిబిరం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా మండలంలోని 41 గ్రామ పంచాయతీల్లో మంచినీటి సరఫరాలో ఉత్తమ సేవలు అందించిన పంపు ఆపరేటర్లకు ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సురేందర్, సూపరింటెంట్ రమేష్, ఏఈలు సరేంద్రరావు, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగ్రిమెంట్ బాండ్ ఉంటేనే సాగు


కొణిజర్ల: లాలాపురంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ బాలాజీ

వైరా: వైరా డివిజన్ పరిధిలోని వైరా, కొణిజర్ల, ఏన్కూరు, సింగరేణి మండలాల్లో హైబ్రిడ్ మొక్కజొన్న విత్తన ఉత్పత్తి సాగు చేసే రైతులు కంపెనీ నుండి అగ్రిమెంట్ బాండ్ ఉంటేనే మొక్కజొన్న విత్తన ఉత్పత్తి సాగు చేయాలని ఏడీఏ కరుణశ్రీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కంపెనీ నుండి అగ్రిమెంట్ బాండ్ లేకపోతే పంట నష్టం కంపెనీ నిర్వాహకులపై ఎలాంటి చర్యలు తీసుకునే అవకాశం ఉండదని వివరించారు.

విత్తన కంపెనీలతో అగ్రిమెంట్ తీసుకోవాలి
కొణిజర్ల: గ్రామాలలో వివిధ మొక్కజొన్న విత్తనాల కంపెనీల ప్రతినిధులు ప్రలోభ పెట్టి విత్తనాలు అంటగడుతున్నారని, రైతులు ప్రలోభాలకు లొంగకుండా సదరు ప్రతినిధులు వద్ద అగ్రిమెంట్ లిఖిత పూర్వకంగా తీసుకున్న తర్వాతే విత్తనాలు కొనుగోలు చేయాలని ఏఓ డి.బాలాజీ సూచించారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో రైతులకు అవగాహన కలిపించారు. వ్యవసాయ అధికారులను సంప్రదించిన తర్వాత నిర్ణయం తీసుకోవాలన్నారు.

పట్టుబడిన బైక్‌ల వేలం

కారేపల్లి: మద్యం అక్రమ రవాణా చేపడుతూ పట్టుబడిన రెండు ద్విచక్ర వాహనాలకు సింగరేణి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఏఈఎస్) వేణుగోపాలరావు గురువారం వేలం పాట నిర్వహించారు. ఒక్క ద్విచక్రవాహనానికి మాత్రమే ముగ్గురు పాటాదారులు డిపాజిట్‌లు చెల్లించి వేలంలో పాల్గొనగా సూర్యతండా గ్రామానికి చెందిన వినాయక్ వాహనాన్ని దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ ప్రశాంతి, ఎస్ఐ వసంతలక్ష్మి, కానిస్టేబుల్‌లు పాల్గొన్నారు.

గాలికుంటు టీకాలు


టీకాలు వేస్తున్న పశువైద్య సిబ్బంది

పెనుబల్లి : మండల పరిధిలోని వియంబంజర్‌లో పెనుబల్లి పశువుల ఆస్పత్రి వైద్యాధికారిణి వి.సృజన ఆధ్వర్యంలో గురువారం పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు ఉచితంగా వేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది పి.దుర్గాదేవి, ఎంఎస్ మధుకర్, కీర్తి, గోపాల మిత్రులు పాల్గొన్నారు.

ఆరుగ్యారంటీలను అమలు చేయాలి

తల్లాడ: కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరుగ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని సీపీఎం జిల్లా నాయకురాలు మాచర్ల భారతి అన్నారు. తల్లాడలో పార్టీ మండల కమిటీ సమావేశం గురువారం నల్లమోతు మోహన్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆరుగ్యారంటీలను వెంటనే అమలు చేయాలన్నారు. శనివారం మండలంలోని అన్నారుగూడెంలో పార్టీ మండల మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదినేని రమేష్, అయినాల రామలింగేశ్వర్‌రావు, తాతా భాస్కర్‌రావు, బొంతు రాంబాబు, శీలం సత్యనారాయణరెడ్డి, శీలం ఫకీరమ్మ, షేక్ మస్తాన్, సత్తెనపల్లి నరేష్, పులి కృష్ణయ్య, పులి వెంకటనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

భాస్కర్‌రావు సేవలు మరువలేనివి


నివాళులర్పిస్తున్న నాయకులు

తల్లాడ: రజక సేవా సంఘం నాయకులు గుడిపల్లి భాస్కర్‌రావు సేవలు మరువలేనివని రజకసేవా సంఘం జిల్లా అధ్యక్షుడు తమ్మారపు బ్రహ్మయ్య అన్నారు. మండలంలోని మల్లవరం గ్రామంలో గురువారం భాస్కర్‌రావు సంస్మరణ సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి నిమ్మటూరి రామక్రిష్ణ, గుడిపల్లి వెంకటేశ్వర్లు, కృష్ణ, రాంబాబు, వెంకన్న, వీరయ్య, సురేష్, శ్రీను, పైళ్ల పుల్లయ్య, రాయల చంటి, నిమ్మటూరి నారాయణ, వీరయ్య, రామారావు, కొండయ్య, అంజయ్య ఉన్నారు.

అర్హులకు ఇళ్ల స్థలాలివ్వాలి..

సత్తుపల్లి: పట్టణంలో ఇళ్ల స్థలాలు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలివ్వాలని, గత ప్రభుత్వం ఇళ్లు ఇస్తానని పేదలను మోసం చేసిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, బీకేఎం వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. స్థానిక ఎన్టీఆర్‌నగర్‌లో పాలకుర్తి వీరయ్య అధ్యక్షతన గురువారం జరిగిన బీకేఎంయూ జనరల్‌బాడీ సమావేశంలో నిర్వహించారు. ఆపలకుర్తి వీరయ్య, మహిళా సమాఖ్య డివిజన్ అధ్యక్షురాలు ఎస్‌కె.రంజాన్‌బి, ఎస్‌కె.హమీద్‌బి, అజయ్, రమేష్, పర్సా శ్రీను, సత్యవతి, తహరా, నాగమణి, మహేశ్వరి, చెన్నమ్మ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

ఎర్రుపాలెం: మండలంలోని తెల్లపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీపై ఉపాధ్యాయులు ఆకుల శిరీష బాలకృష్ణ దంపతులను హెచ్ఎం కంచర్ల శ్రీనివాసరావు గురువారం సన్మానించారు. మాజీ సర్పంచ్ పెరుగు రామకృష్ణ, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ శిరీష, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్షయపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న వైద్యులు

చింతకాని: క్షయ వ్యాధిపై ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాలని పల్లె దవాఖాన వైద్యులు వేణుమాధవ్ తెలిపారు. మండల వైద్యాధికారి డాక్టర్ ఆల్తాఫ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో క్షయపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధి లక్షణాలు ఉన్న 13 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి నోడల్ అధికారి వేమిశెట్టి కృష్ణారావు, టీబీ సూపర్‌వైజర్ ఇమామ్, ఎస్‌టీఎల్‌ఎస్ మహేష్‌కుమార్, సిబ్బంది నరసమ్మ, కవిత, సరస్వతి, నాగేంద్ర, ఉమా, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ‘చిన్నారులతో ముచ్చట్లు’


అవగాహన కల్పిస్తున్న మాధవి, అనిత

సత్తుపల్లిరూరల్: మహిళా శిశు సంక్షేమశాఖ, బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ సోనీ ప్రేమలీన ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నారాయణ టెక్నో పాఠశాలలో ‘చిన్నారులతో ముచ్చట్లు’ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లైంగిక అత్యాచారాలపై, ఆడపిల్లలకు మంచి, చెడు స్పర్శ అంశాలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వాడకం, ఇంటర్‌నెట్ అశ్లీల దృశ్యాలపై పిల్లలు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాధవి, అనిత, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

నివాళి

వైరారూరల్: మండలంలోని తాటిపూడి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ తాతా రంగారావు గురువారం ఖమ్మంలో మృతి చెందగా పలువురు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, నాయకులు భట్టా పెద్దభద్రయ్య, పారుపల్లి కృష్ణారావు, మంచాల జయరాజు, బొంతు రాంబాబు, తోట నాగేశ్వరరావు ఉన్నారు.

చింతకాని: మండల పరిధిలోని కొదుమూరు గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు చిట్టిమోదు అర్జున్ మృతి చెందగా పలువురు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, కొండపర్తి గోవిందరావు, జిల్లా సమితి సభ్యులు కూచిపూడి రవి, మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్‌రావు, నాయకులు నక్కనబోయిన కృష్ణ, చల్లగుండ్ల వెంకటేశ్వర్లు, చిట్టిమోదు కొండలరావు, చంద్రకాని వెంకన్న, తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి


నిరసన తెలుపుతున్న రైతులు

మధిరరూరల్: తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి మందా సైదులు కోరారు. అర్హులైన రైతులకు నష్టపరిహారం అందలేదని ఆరోపిస్తూ గురువారం ఖమ్మంపాడు రైతువేదిక వద్ద రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నష్టం జరగని రైతులకు నష్టపరిహారం అందించి, నష్టం జరిగిన రైతులకు మొండిచేయి చూపించడం దుర్మార్గమని విమర్శించారు. అనంతరం ఏఈఓకు వినతిపత్రం అందజేశారు. లాలు, అమరయ్య, వెంకటేశ్వరరావు, బ్రహ్మాచారి, కృష్ణ, షేక్ సైదులు, వెంకటరామయ్య, ఏసుమణి ఉన్నారు.

15వ బెటాలియన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

సత్తుపల్లి: మండల పరిధిలోని గంగారం 15వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్, సత్తుపల్లి పట్టణ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పోలీస్ ఫ్లాగ్‌డే–2024 దినోత్సవాల్లో భాగంగా గురువారం గంగారం గ్రామం నుంచి సత్తుపల్లి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బెటాలియన్ కమాండెంట్ పీజేపీసీ చటర్జీ మాట్లాడుతూ... పోలీసు అమరవీరులకు నివాళిగా ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ఎస్‌డి.రంగారెడ్డి, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

హమాలీ కూలిరేట్లు పెంచాలి..


మాట్లాడుతున్న వెంకన్న

సత్తుపల్లిరూరల్: హమాలీ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని, హమాలీల సంక్షేమానికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) జిల్లా అధ్యక్షుడు ఎ.వెంకన్న, జిల్లా నాయకులు అమర్లపూడి శరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో గురువారం వై.సత్తిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... కార్మికులు నిరంతరం కష్టపడి పనిచేస్తున్నా వారికి శ్రమకు తగ్గ ఫలితం అందటం లేదన్నారు. రోజురోజుకు నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, హమాలీ కూలి రేట్లు మాత్రం పెరగటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దారావత్ శ్రీనివాస్, బట్ట వెంకన్న, సాంబయ్య, దారావత్ వెంకటేశ్వరరావు, మారేశ్వరరావు, సిహెచ్ రాధాకృష్ణ, శ్రీనివాసరావు, ఆర్.సత్యనారాయణ, చింతం కృష్ణ, వాసం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యుత్ మోటార్ల చోరీపై కేసు నమోదు

చింతకాని: వ్యవసాయ విద్యుత్ మోటార్లను దొంగిలించిన ఘటనపై స్థానిక పోలిస్‌స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రాఘవాపురం గ్రామంలో గత ఆగస్టు నెలలో వడ్డె పుల్లయ్య పొలంలో ఉన్న మోటార్‌తో పాటు చుట్టుపక్కల రైతులకు చెందిన మరో రెండు మోటార్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. బాధిత రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై నాగుల్‌మీరా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

చర్చి వార్షికోత్సవం


దివ్యబలి పూజ సమర్పిస్తున్న ఫాదర్లు

వైరా: స్థానిక శాంతినగర్‌లోని హోలీ ట్రినిటీ దేవాలయం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ జ్వానెసు ఆధ్వర్యంలో దివ్యబలి పూజ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్‌ను చర్చి కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఫాదర్లు విన్సెంట్, అరుణ్ ప్రకాశం, రాజు, శ్రీకాంత్, ఫ్రాన్సిస్, రుబెన్, శౌరి పాల్గొన్నారు.

వనసమారాధన పోస్టర్లు ఆవిష్కరణ


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న తహసీల్దార్, తదితరులు

ఎర్రుపాలెం: ఖమ్మంలో సకల ఉద్యోగుల జేఏసీ(టీజీఈ జేఏసీ) ఆధ్వర్యాన వచ్చేనెల 3న జరగనున్న వనసమారాధన పోస్టర్లను గురువారం ఎర్రుపాలెంలో ఆవిష్కరించారు. ఈ పోస్టర్లను తహసీల్దార్ ఉషాశారద, ఎంపీడీఓ సురేందర్, టీఎన్జీవోస్ బాధ్యులు లింగాల నాగేశ్వరరావు, కిరణ్ ఆవిష్కరించగా నాయకులు మాట్లాడారు. చావా రవి, రాజశేఖర్, బాబీబాబా, వరలక్ష్మి, జానీ, చందు, ధరణి ఆపరేటర్ నరేష్, ఏలేశ్వరరావు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పార్టీ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ శీలం ప్రతాప్‌రెడ్డి, నాయకులు బండారు నరసింహారావు, మల్లెల లక్ష్మణరావు, శీలం శ్రీనివాసరెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, కృష్ణారావు, రామారావు, శ్రీనివాసరావు,షేక్ ఇస్మాయిల్, వెంకటనరసయ్య, బాబురావు, సందీప్, వెంకటరత్నం, కాంతారావు, శ్రీను, శేషిరెడ్డి, నారాయణ, ఏడుకొండలు, బాబురావు, పుల్లారావు ఉన్నారు.

దుకాణాల ఏర్పాటుకు స్థల పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

మధిర: దీపావళి పండుగను పురస్కరించుకొని మధిర పట్టణంలో బాణాసంచా దుకాణాల ఏర్పాటుకు గురువారం అధికారులు పలు స్థలాలను పరిశీలించారు. గతంలో మాదిరిగా వ్యవసాయ మార్కెట్ యార్డులో దుకాణాలను ఏర్పాటు చేయవచ్చునని యార్డ్ స్థలాన్ని పరిశీలించారు. అయితే యార్డులో కాటన్ నిల్వ ఉందని, ఫైర్ దుకాణాలు ఏర్పాటు చేస్తే ఇబ్బంది అవుతుందని వ్యవసాయ మార్కెటింగ్ అధికారులు తెలిపారు. దీంతో నూతనంగా నిర్మించిన వంద పడకల ఆస్పత్రి సమీపంలో ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, సీఐ మధు, ఫైర్ ఆఫీసర్ బాలకృష్ణ పాల్గొన్నారు.